తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

వాహనంతో సహా ఎర్రచందనం పట్టివేత

ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

భాకరాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

:భాకరాపేట నుండి తల కోనకు పోవు మార్గమధ్యలో పులకుంటపల్లి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన కారు మమ్మల్ని చూసి ఆపి అందులోని వ్యక్తులు దిగి పారిపోతుండగా మా సిబ్బంది ఇద్దరిని పట్టుకొని కారులో చూడగా ఆరు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి వాటి విలువ సుమారు పది లక్షలు ఉంటుందని ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ తెలిపారు పట్టుపడిన స్మగ్లర్లు తమిళనాడు రాష్ట్రము విల్లుపురం వాసులుగా గుర్తించామన్నారు మా సిబ్బంది సలాఉద్దీన్,రాజేష్ కుమార్, ప్రదీప్ చంద్,రవి పాల్గొన్నారన్నారు.

సిఎం చేతులమీదుగా కలెక్టర్‌కు స్కోచ్ అవార్డు

చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ స్కోచ్ అవార్డును అందుకున్నారు. దివంగత మాజీ ఎంఎల్ఏ నారా రామ్మూర్తి నాయుడు మొదటి వర్ధంతి వేడుకలకు విచ్చేసిన ముఖ్యమంత్రి మంగళవారం నారా వారిపల్లిలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.మౌర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గరుడగమనరారా...

నను నీకరుణ నేలుకోరా

-వైభవంగా గరుడసేవ



తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:

ఆశ్వయుజ పౌర్ణమివేళ మంగళవారం సాయంత్రం మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు.. సాయంత్రం ఉత్సవమూర్తి మలయప్పను వాహనమండపం వద్ద గరుడవాహనంపై కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాధవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, సివిఎస్ఓ మురళీకృష్ణ,అర్చకులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికంలో

చంద్రబాబు కుటుంబం

తెలుగింటి సంస్కృతీ సంప్రదాయాలతో "మొదటి వర్ధంతి" నారా రోహిత్, నారా గిరీష్ తర్పణలు

చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

దివంగత మాజీ ఎంఎల్ఏ నారా రామ్మూర్తి నాయుడు మొదటి వర్ధంతి క్రతువును తెలుగింటి సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి బ్రాహ్మణులు కార్యక్రమాన్ని నిర్వహించారు. నారావారిపల్లిలోని ముఖ్యమంత్రి స్వగృహంలో మంగళవారం నిర్వహించిన సంవత్సరిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరీ, నారా లోకేష్ హాజరయ్యారు. దివంగత రామ్మూర్తి నాయుడు తనయులు నారా రోహిత్, నారా గిరీష్‌లు సంయుక్తంగా తండ్రి సంవత్సరిక క్రతువును నిర్వహించి, తర్పణలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు, భువనేశ్వరీ, లోకేష్, కుటుంబ సభ్యులతో కలసి దగ్గరుండి జరిపించారు. అనంతరం రామ్మూర్తి నాయుడు స్మృతివనంకు చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరించి, నారా కుటుంబం పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో సోమవారం ముందుగా విచ్చేసిన ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరీని ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి ఎయిర్‌పోర్ట్ నుండి రిసీవ్ చేసుకుని నారావారిపల్లికి తీసుకువచ్చారు. అదేవిధంగా రాత్రి 11.30 గంటల సమయంలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఐటి మంత్రి నారా లోకేష్‌ను ఎంఎల్ఏతో పాటు తనయుడు పులివర్తి వినీల్ రిసీవ్ చేసుకుని నారావారిపల్లిలోని చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. అదేవిధంగా మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రిని రిసీవ్ చేసుకున్న ఎంఎల్ఏ వర్ధంతి వేడుకలలో ఆద్యంతం ముఖ్యమంత్రి వెంటవున్నారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో బాధితులు పెద్దఎత్తున తమ సమస్యలపై ముఖ్యమంత్రికి వినతులు అందజేశారు. తిరిగి సాయంత్రం అమరావతికి బయలుదేరిన ముఖ్యమంత్రికి ఎంఎల్ఏ వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా సుమారు వారం రోజుల పాటు ఎంఎల్ఏ పులివర్తి నానితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తమ వంతుగా సమర్ధవంతమైన సేవలను అందించడం ద్వారా ఎటువంటి అపశృతులకు అవకాశం లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు, శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షుడు ఏజిపల్లి బాల, తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు పెరుమాళ్ పల్లి ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సత్యనారాయణవ్రతం

కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో మంగళవారం సత్యనారాయణవ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పున్నమి గరుడసేవ

శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో శ్రావణి పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి పున్నమి గరుడసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో సత్యనారాయణ వ్రతంను నిర్వహించగా రాత్రి గరుడసేవను నిర్వహించారు. ఆసందర భ్గంగా అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి సేవలు చిరస్మరణీయం

- కుప్పంలో వాల్మీకి భవనం పూర్తికి నిధులు మంజూరు : కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని నాటి సమాజాభివృద్ధిలో మహర్షి వాల్మీకి రచనలు ప్రముఖ పాత్ర పోషించాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి జయంతోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ షణ్ముగం, బిసీ నాయకులు అట్లూరి శ్రీనివాసులు, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం లాంటి అద్భుత కావ్యంను రచించారని, తన రచనలతో సమాజంలో అసమానతలను తొలగించే ప్రయత్నం చేశారన్నారు. ఇలాంటి మహాపురుషుల జన్మదినంను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో వాల్మీకి భవన్ నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నరేగా, నాబార్డు నిధుల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసీ వంటి వెనుబడిన వర్గాలకు చెందిన కాలనీల్లో మౌళిక వసతుల కల్పన, వారి అభ్యున్నతికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లకు మూడేళ్లు జైలు

న 20 వేలు జరిమానా

కేవీబీ పురం, అక్టోబరు 7 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం నిషేధిత రిజర్వు ఫారెస్టు పరిధిలో ఎర్రచందనం చెట్లకోసం అడువుల్లోకి ప్రవేశించి ఎర్రచందనం దుంగలను తమిళనాడుకు తరలించే క్రమంలో పిచ్చాటూరు మండలంలో నిందితులను పిచ్చాటూరు పోలీసులు అడువులోకి తీసుకున్నారు. నారాయణవనం మండలం ఇరకంబట్టు గ్రామానికి చెందిన టి.సురేష్(22), ఓ.ఏళుమలై రెడ్డి స్మగ్లర్లకు మూడేళ్లు జైలు శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధించినట్లు న్యాయమూర్తి తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లర్‌కు మూడేళ్లు జైలు శిక్షతో పాటు 20 వేలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు ఇచ్చారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు పర్యవేక్షణలో గతంలో నమోదైన కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగాప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా కేసులో తీర్పుఇచ్చారు. తదుపరికోర్టు ఆదేశాల మేరకు వారిని చిత్తూరు జైలులో అప్పగించినట్లు వారు తెలిపారు. నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అవుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు పేర్కొన్నారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

ఎస్వీజూలో ఆడుకుంటూ చెట్టుకు చిక్కుకుపోయిన జాగ్వార్ మృతి

తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త:

సందర్శకులకు వినోదాన్ని కలిగిస్తున్న ఎస్వీ జంతు ప్రదర్శనశాలలో పెద్దపులిజాతికి చెందిన క్రూరమృగం మగ జాగ్వార్‌కుశ ప్రమాదవశాత్తు మంగళవారం జూలో ఆడుకుంటూ చెట్టుకు చిక్కుకుని ప్రాణాలు విడిచింది. జూలో మగ జాగ్వార్‌కుశ(15)అకాల మరణంతో జూ సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. 2019లో హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల నుండి తిరుపతికి తీసుకువచ్చారు. .ఆగ్వార్ 15 సంవత్సరాల మూడునెలలు. ఎప్పటిలాగే జూ ఆవరణలో అదీ చెట్టుకు చిక్కుకుపోయి ప్రాణాలు తీసుకుంది. మధ్యాహ్నం గమనించిన జూ సిబ్బంది ఎస్వీ పశువైద్యవిశ్వవిద్యాలయం పాథాలజీ విభాగంలో పాథాలజిస్ట్‌లు పోస్టుమార్టమ్ నిర్వహించారు. హైపర్ వాల్మీకిషాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. అనంతరం దానిని ఖననం చేశారు.

కుట్ర రాజకీయాలకు చిరునామా వైసిపి

ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేల ఆరోపణ

తిరుపతి హెల్త్, అక్టోబర్ 7, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు నియోజకవర్గం దేవళంపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అక్కడి సర్పంచి గోవిందయ్య ఉద్దేశపూర్వకంగానే నిప్పంటించినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ అయిందని, సర్పంచి గోవిందయ్య వెనుక ఉండి ఈ ఘోర తప్పిదాన్ని చేయించిన వారిని విడిచిపెట్టబోమని ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు. దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి రెండు అడుగుల దూరంలోనే వైయస్సార్ విగ్రహం కూడా ఉందని, ఈ రెండు విగ్రహాలకు దూరంగా ఉన్న ఓ చిన్న పూరిపాకకు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిప్పంటుకుంటే ఆ పూరిపాక దుకాణ నిర్వాహకురాలు సులోచనమ్మ సర్పంచి గోవిందయ్యకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఆ నిప్పులను అంబేద్కర్ విగ్రహంకు మళ్ళించి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వైసిపి ఈ ఘటనను వాడుకుంటూ తెలుగుదేశం పార్టీకి ఈ మచ్చ తేవాలని కుట్ర చేశారన్నారు. విచారణ చేపట్టిన పోలీసులు పక్కా ఆధారాలతో సర్పంచి గోవిందయ్యే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని తేల్చారన్నారు. ఇప్పుడు ఈ కుట్ర తతంగం బయటపడడంతో వైసిపి నీచ రాజకీయాలు ప్రజలకు తెలిసాయన్నారు. గత వైసిపి ప్రభుత్వ హాయంలో జీడీ నెల్లూరు శాసనసభ్యునిగా నారాయణస్వామి, ఆయన కుమార్తె కృపాలక్ష్మి ఎన్నికల సమయంలో ఇష్టానుసారం వ్యవహరించారని, ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేసిన నారాయణస్వామి అడ్డగోలుగా రూ. 3500 కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని ఆరోపించారు. తాము నియోజకవర్గాల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలను నియోజకవర్గాలకు తీసుకొస్తున్నామన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఒక పరిశ్రమ అయినా నారాయణస్వామి తీసుకొచ్చారా అని ఎమ్మెల్యే థామస్ ప్రశ్నించారు. అంబేద్కర్ కుల మతాలకతీతంగా అందరి అభివృద్ధిని కాంక్షిస్తూ రాజ్యాంగాన్ని రచించి, నూతన సాంప్రదాయాలను తీసుకొచ్చారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టాల్సిన అవసరం తమకు లేదని, తాము ఓడిపోతామని గ్రహించిన వైసీపీ నాయకులు కుట్రపూరితంగా కొంతమందిని తెలుగుదేశం పార్టీలోకి పంపి, వారితో తెలుగుదేశం పార్టీకి మచ్చ తెచ్చేలా కల్తీ మద్యం వ్యాపారాన్ని తెచ్చి పట్టుబడేలా పక్కా ప్రణాళికను రచించారని ఆరోపించారు. ములకలచెరువు ఘటన ఇందుకు నిదర్శనం అన్నారు. లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించడానికి ఈ ఎత్తుగడ వేసారన్నారు. ప్రజలు అభివృద్ధి కోరుతున్నారని, తమకు ప్రజలు ఇచ్చిన అధికారంతో అభివృద్ధి చేస్తున్నామే తప్ప కక్ష సాధింపులు ఎక్కడా చేయడం లేదని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ పాల్గొన్నారు.

గుట్కా, హాన్స్ మత్తు పదార్థాల అడ్డాగా సత్యవేడు

సత్యవేడు, అక్టోబరు 7 ప్రభాతవార్త:

వరదయ్యపాళెం మండలం బత్తులవల్ల కేంద్రంగా ఓ వ్యాపారి గోడౌన్‌లో భారీ ఎత్తున మత్తు పదార్థాల నిల్వ. శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో శ్రీకృష్ణుడి సాక్షిగా అక్రమ రవాణా ఇక్కడి నుంచే తమిళనాడు తిరుపతి, నెల్లూరు జిల్లాలకు సరఫరానెలకి కోట్లలో వ్యాపారం. మామూళ్ళ మత్తులో అధికారుల మౌనంపై అనుమానాలు. సర్వత్రా ఆరోపణలు తమిళనాడులో గుట్కా,హాన్స్‌లపై నిషేధంతో అధికారుల అండగా సరిహద్దులో జోరుగా మత్తు పదార్థాల విక్రయాలు సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం బత్తులవల్లం గ్రామం కేంద్రంగా మత్తు పదార్థాల విక్రయాలు అక్రమ రవాణా అధికారుల అండగా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతోంది. శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో శ్రీకృష్ణుడి సాక్షిగా ఇక్కడ ఓ గిడ్డంగిలో మత్తు పదార్థాల నిల్వ చేసి, ఇక్కడ నుంచి అటు తమిళనాడుకు ఇటు తిరుపతి నెల్లూరు జిల్లాలకు రోజు సరఫరా చేస్తున్నారు. నిత్యం లక్షల్లో గుట్కా, హాన్స్ వంటి మత్తు పదార్థాల వ్యాపారం జరుగుతోంది. తమిళనాడులో గుట్కా హాన్స్‌లపై నిషేధం ఉండడంతో సరిహద్దులో శ్రీసిటీ సమీపంలో గల బత్తులవల్లం వద్ద గిడ్డంగిలో ఇక్కడ డంప్ చేసి అధికారుల అండదండలతో అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. నెలకు వేలలో మామూలు ఇస్తున్నట్లు ప్రజల్లో ప్రచారం జరుగుతోంది. పట్ట పగలే ఇంత భారీ స్థాయిలో నిల్వలు ఏర్పాటు చేసి ఇక్కడ నుంచి నిత్యం అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు మౌనం వహించడం ఈ అనుమానాలకు బలం చేకూరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏపీలో గుట్కా, హాన్స్‌లపై నిషేధం లేదని అధికారులు తప్పించుకున్నా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్న మత్తు పదార్థాల విక్రయాలు అక్రమ రవాణాను చట్ట ప్రకారం అరికట్టే అధికారం, అవకాశం ఉన్నా అధికారులు మాత్రం దీనిపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. నేరస్తులపై ఉక్కుపాదం,అక్రమాలపై కొరడా అక్రమ రవాణాపై దాడులు అంటూ సామాజిక మాధ్యమాల్లో అనుకూల వారితో ప్రచారం చేసుకోవడం తప్పఆచరణలో మాత్రం ఒట్టిదే అని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. ఇకనైనా అధికారులు మామూళ్ళ మత్తువిడనాడి, మత్తు పదార్థాల విక్రయాలు అక్రమ రవాణాను నివారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు. మత్తు పదార్థాల వ్యాపారులతో స్థానిక అధికారులకు సత్సంబంధాలు నెలకొన్న నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులచే విచారణ చేస్తే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని, కావున జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

వరదయ్యపాళెం మండలంలో బత్తులవల్ల కేంద్రంగా ఓ గోడౌన్‌లో భారీ ఎత్తున మత్తు పదార్థాల నిల్వ

కొత్త అంబులెన్స్‌లు ప్రారంభించిన కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

జిల్లాలో పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు తీసుకువచ్చి ప్రజలకు అత్యవసర సేవలు అందించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలిలు కొత్త అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు ప్రధాన ఆసుపత్రికి సంబంధించి పాతబడిన అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐఓసిఎల్ ద్వారా కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింత త్వరలో మరొక అంబులెన్స్ రానుందని, దీనితో అంబులెన్స్‌లో సంఖ్య 4కు పెరుగుతుందన్నారు. అత్యవసర చికిత్స, రెఫరల్స్ కోసం వేలూరు, తిరుపతిలోని ఆసుపత్రులకు రోగులను సరైన సమయంలో తీసుకెళ్ళడానికి అంబులెన్స్‌లు ఉపయోగకరంగా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ పొన్నా, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషా, ఐఓసిఎల్ తెలంగాణ, ఎపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీయూష్ మిట్టల్, సిజిఎం(ఆపరేషన్స్) సూరజ్‌కుమార్ పట్నాయక్, ఎల్‌పిజి జిఎం సతీష్ వెర్నేకర్, సిఎస్ఆర్ డిజిఎం కైలాష్‌కాంత్, చిత్తూరు ఐఓసిఎల్ ఎల్‌పిజి బాట్లింగ్ పాయింట్ ఇన్‌ఛార్జీ బి.రామారావు, చిత్తూరు ఐఓసిఎల్, పిసిఎల్ టెర్మినల్ ఇన్‌ఛార్జీ అరుణ్‌ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్

కల్లూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

జిఎస్‌టి తగ్గింపుతో ధరల భారం తగ్గడంతో సూపర్‌గా నగదును పొదుపు చేసుకోవచ్చని జిఎస్‌టి నోడల్ అధికారి సాబ్జాన్, ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీవాణి కార్యదర్శులు నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందుని భక్తులకు

అన్నప్రసాదాల వితరణ -ఏటా ఏకవీరాసేవాఫౌండేషన్ సేవాభావం

తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త:ఎంతో భక్తితో పెరటాసి మాసంలో తమిళనాడు,కర్నాటక ప్రాంతాల నుండి వందలకిలోమీటర్లు కాలినడకన వచ్చే గోవిందుని భక్తులకు అన్నప్రసాదాలు అందించి వారి ఆకలితీర్చడం భగవంతునిసేవతో సమానమని ఏకవీరాఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామి తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు కెఎస్ఆర్ కల్యాణమండపం వద్ద పాదయాత్రగా వచ్చిన తమిళనాడు భక్తులకు ఈ మహత్తర సేవా కార్యక్రమంలో అన్నప్రసాదాలు వడ్డించి భక్తుల ఆకలితీర్చారు. ఏకవీరాఫౌండేషన్ చేస్తున్న నిర్విరామ కృషిలో బిజెపి రాష్ట్రమాజీ కార్యవర్గసభ్యుడు గుండాల గోపీనాథరెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్,జేజిరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సురేష్‌స్వామి, నరసింహారెడ్డి, ఏకవీరాఫౌండేషన్ సభ్యులు పాల్గొని భక్తులకు భక్తిభావంతో అన్నప్రసాదాలు వడ్డించారు. గత కొన్నేళ్ళుగా ఈ సేవా కార్యక్రమం సమాజహితంగా భావించి చేస్తున్నట్లు ప్రతాప్‌స్వామి తెలిపారు.

విద్యార్థులకు చాలీచాలని తినుబండారాలు: ఉపాధ్యాయుల కొరత

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్తశ్రీకాళహస్తిలోని బిసి,ఎస్సి వసతి గృహాలు మున్సిపల్ పాఠశాలలను మంగళవారం మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆకస్మికంగా తనిఖీలు జరిపారు.ఆమె ఎస్సి,బిసి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖి చేసారు. ఇక్కడి వసతి గృహాల్లో ఆమె .చాలి చాలనీ కూరగాయాలు ఉండటం గమనించారు. ఇక్కడ సుమారు 150 మంది విద్యార్థులుండగా చాలీ చాలని కూరగాయాలతో పాటు తినుబండారులు కూడా తక్కువగా ఉండటం గమనించి నిర్వాహకులను ప్రశ్నించారు. ఇక మీదట ఇలా అయితే సహించేది లేదన్నారు. కాగా ఎన్‌టిఆర్‌నగర్‌లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను తనిఖి చేయగా ఇక్కడ చక్కటి భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తించారు. ఇక ఇక్కడ బాలికలకు మరుగుదొడ్లు చాలటం లేదని అలాగే హిందీ పాఠాలను బోధించుటకు ముగ్గురు టీచర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరు ఉన్నారని బృందమ్మకు ఫిర్యాదు చేసారు.

విద్యార్థిదశ నుంచి భగవద్గీతను అభ్యసించాలి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త జీవితాన్ని సన్మార్గంలో నడిపే దిక్సూచి భగవద్గీత మకరందాన్ని విద్యార్థి దశ నుంచి అభ్యసించాలని శ్రీ కృష్ణధారి టబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం ఆయన అపార్టుమెంట్లులో సాయితేజకు భగవద్గీత మకరందంను అందజేసారు. విద్యార్థి దశ నుంచే భగవద్గీతను అధ్యయనం చేయటం వల్ల విద్యార్థులు అధ్యయనం చేయటంతో క్రమశిక్షణతో పాటు జీవితంలో సుహృద్భావం,ప్రేమ,అనురాగాలు,బంధాలు,అనుబంధాలకు సంబంధించి అవగాహన కల్గుతుందన్నారు. త్వరలోనే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో కమ్మనైన తెలుగుభాషలో బొమ్మలతో కూడిన భగవద్గీతను అందుబాటులో తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని మునికృష్ణారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమాల్లో పెరిమిడి రఘు,సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపు సామాన్యులకు ఊరట

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం, సామాన్యులను దృష్టిలో పెట్టుకొని జిఎస్‌టిని రెండు శ్లాబులకు తగ్గించటంపై అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయని జిఎస్‌టి అది.కారి ముక్కంటి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్‌బాలుర ఉన్నత పాఠశాలలో 'సూపర్‌జిఎస్‌టి సూపర్‌సేవింగ్స్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని జిఎస్‌టి అధికారి శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసారు. ఆయన మాట్లాడుతూ గతంలో జిఎస్‌టి ఐదుశ్లా బులుగా ఉండేవని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మంత్రి నరేంద్రమోదీ,ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌లో కసరత్తు చేసిన తరువాత ంరెండు శ్లాబులు మాత్రమే ఖరారు చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకున్నారని వివరించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు తీగల వెంకటయ్య,ఎంపిడిఓ పెంచల్‌కిషోర్,ఎంఇఓ బాలయ్య, రవిచంద్రారెడ్డి, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

డెహ్రాడూన్ ఆర్మి యూనిట్లో శ్రీకాళహస్తి వాసికి సన్మానం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన మాజీ సైనికుడు పులి శ్రీకాంత్‌ను డెహ్రాడూన్ ఆర్మి యూనిట్లో ఘనంగా సత్కరించారు. మంగళవారం అక్కడ సత్కరించినట్లు పులి శ్రీకాంత్ తెలిపారు.అక్కడ డైమండ్‌జూబ్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇక్కడ భారత దేశ రక్షణ కోసంతమసేవలను అదించిన రిటైర్డ్ అయిన మాజీ సైనికులనువారి కుటుంబసభ్యులను ఆహ్వానించారన్నారు. సన్మానాలకు ఆహ్వానించి ఆర్మి కుటుంబాలను చుట్టుపక్కల ఉన్న పుణ్యక్షేత్రాలు హరిద్వార్,రుసికేశ్‌ల దర్శనానికి ఏర్పాట్లు చేయటం వారిలోని భక్తి భావానికి నిదర్శనం అని పులిశ్రీకాంత్ అన్నారు.ఈ సమావేశాల్లో యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అలవాత్‌కి. లెఫ్టినెంట్ కల్నల్, అజయ్‌కుమార్, సుబిదార్‌మేజర్ అనిల్‌కి.ఆర్‌హెచ్ఎం అప్పలరాజు ల పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించటం ఎంతో సంతోషం కల్గించిందన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి తిరుపతిజిల్లా సమావేశం మంగళవారం శ్రీకాళహస్తిలోని ఎంజిఎం ఆవరణలోజరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు కాబట్టి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ డిఆర్ఓ జి.నరసింహులు ఉపాధ్యకక్షులుగా డాక్టర్ ప్రణీత్ కార్యదర్శిగా ఉంటారని సమావేశం వివరించారు. కొత్త కార్యవర్గంలో చైర్మెన్‌గా డాక్టర్ దగ్గుబాటి శ్రీహరిరావు, వైస్ చైర్మెన్‌గా శ్రీకాళహస్తి ఎంజిఎం నిర్వాహకులు డాక్టర్‌గుడ్లూరు మయూర్‌లను ఎన్నుకున్నారు. కాగా కోశాధికారిగా జివి సుబ్బారావు సభ్యులుగా కె.కృష్ణకుమార్, ఎన్ఎస్‌రవి, ఎం.శ్రీనివాస్, డాక్టర్ టి.భారతి, సి.శివకుమార్, బుల్లిరెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, ఎం.గుణశేఖర్‌లను ఎన్నుకున్నారు.రాబోవు రోజుల్లో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

నిత్యాన్నప్రసాద పథకానికి విరాళం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నిత్యాన్న పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో మంగళవారం కడపజిల్లా భీముని పాడుకు చెందిన కుప్పన్నగారి రామాంజనేయరెడ్డి కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఎఇఒ మోహన్‌కు రూ.50,100ల విరాళం అందించారు.వారికి వెంటనే ఎఇఒ మోహన్ అంతరాలయ దర్శనం తో పాటు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

రామానుజపల్లి జాతరలో మాజీ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం రామానుజపల్లిలో నిర్వహిస్తున్న గంగమ్మ జాతరలో మాజీ శాసనసభ్యుడు బియ్య పు మధుసూధనరెడ్డి తన అనుచరులతో కలసి గంగమ్మ ను దర్శించుకున్నారు.గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సాగారు అమ్మవారి ఆలయంలో గంగమ్మను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు మండలాధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి,రంగినేని చెంచయ్యనాయుడు,కూనాటి రమణయ్య, వెంకటేష్,మనోహర్, మోహన్, వెంకటరమణ, రవి,వెంకటేష్,భూషణం యాదవ్, వెంకటేశ్వర్లు నాయుడు, భానుమూర్తి, లవకుమార్ నాయుడు తదితరులున్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి : పి.డి.

- కుప్పంలో సామాజిక తనిఖీ బహిరంగ సభ !!

కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని పార దర్శకంగా చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ ఆదేశించారు. మంగళవారం కుప్పం మండలంలో ఏప్రిల్ 1,2024నుంచి మార్చి 31,2025వరకు చేపట్టిన ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. కుప్పం మండలంలో 1337 పనులను 8.17 కోట్ల వ్యయంతో చేపట్టారు. ఈ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సభ ఏర్పాటుచేశారు. ఈ సభ రాత్రి బాగా పొద్దుపోయే దాకా కొనసాగింది. కార్యక్రమంలో ఎపిడి సుబ్రమణ్యం,ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌పి మురాద్, ఎపిఒ హరినాథ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కుప్పంలోని వాల్మీకి భవన్‌వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు వాల్మీకి చిత్రపటానికి పూజలుచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీ కులు ఎదుర్కొం టున్న సమస్యల్ని సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. కుప్పంలో వాల్మీకి భవన్ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాల్మీకి సంఘ నేతలు మాట్లాడుతూ వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలని అన్నిజిల్లాల్లో ఒకే రక ంగా గుర్తించాలని ఈవిషయం సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, రఘు, రామచంద్ర, పార్టీ అధ్యక్షులు కాణిపా కం వెంకటేష్, రాజగోపాల్,సుబ్బు, కౌన్సిలర్లు జిమ్‌దాము,సురేష్, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు, నేతలు సురేష్, కేశవదాసు,బేటప్పనాయుడు, మునిరత్నం, మురళి,సూరి,బాబు, జయరాంనాయుడు, గోవింద స్వామి పాల్గొన్నారు.

రామకుప్పం : రామకుప్పంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్: ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాలీ ్మకి కులస్తులు వాల్మీకి మహర్షిచిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఊరేగించారు. కార్యక్రమంలో నేతలు వెంకటరమణ, ఆనందరెడ్డి, విశ్వనాథ్, రామూర్తి,రవిరెడ్డి, టివి రవి, బాలరాజు, మంజునాథరెడ్డి, సురేష్,నవీన్, నరసింహులు, శ ంకరప్ప, కిట్టప్ప పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత డ్రైవర్ మృతి..నేతల నివాళులు

కుప్పం,అక్టోబర్ 7 ప్రభాతవార్త కుప్పం పట్టణంకు చెందిన ఆర్టీసీ విశ్రాంత డ్రైవర్, తెదేపా నేత దయాకర్ తండ్రి అయిన శంకర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఆయన మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ఆర్ఆర్ రవి, మంజు, సతీష్,నరేష్ పాల్గొన్నారు.

నేడు దండికుప్పం చెరువుకు జలహారతి

శాంతిపురం,అక్టోబర్ 7 ప్రభాతవార్త మండలంలోని దండికుప్పం చెరువు కృష్ణాజలాలతో నిండిన నేపథ్యంలో బుధవారం జలహారతి కార్యక్రమం చేపడుతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులుహాజరవుతారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలని ఆయన కోరారు.

తెదేపా కార్యకర్తకు నివాళి.. ఆర్థికసాయం

శాంతిపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని రేగడదిన్నేపల్లికి చెందిన తెదేపా కార్యకర్త నాగరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, నేతలు క ందస్వామి, ప్రశాంత్, అంబేద్కర్, తిమ్మరాజు, ఆర్యుగం, మదన్, దిలీప్‌లతో కలసి నాగరాజు ఇంటికి చేరుకుని ఆయన మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అంత్యక్రియల నిమిత్తం పదివేల ఆర్థికసాయం అందించి వారి కుటుంబీకులకు మనోధైర్యం కల్పించారు.

పరిశ్రమలకు భూములు ఇచ్చే రైతుల్ని ఆదుకుంటాం

రామకుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని మణీంద్రం పంచాయతీలో పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చే రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పి.డి. వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం రైతులతో వారు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూపంచాయతీలో ఇప్పటికే 367 ఎకరాలు ఎయిర్‌పోర్టుకు ఇచ్చామని, ఇప్పుడు మరో ఆరు వందల ఎకరాలు పరిశ్రమల ఏర్పాటుకు ఇస్తే సన్న,చిన్నకారురైతులు జీవనోపాధి కోల్పోతామని పేర్కొన్నారు. దీంతో నేతలు మాట్లాడుతూరెండు వందల ఎకరాల భూములుఅయినా ఇవ్వాలని కోరారు. విషయాన్నిసిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, ఆర్డీఓ శ్రీనివాసులురాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో వైస్‌ఛైర్మన్‌విశ్వనాథ్, నేతలు వెంకటరమణ, ఆనందరెడ్డి, సీతాపతి, రామూర్తి, చలపతి, చిన్నికృష్ణ, గుర్రప్ప, వెంకటరామగౌడు, రఫీ, రవిరెడ్డి, కామరాజు నాయక్,జ్ఞాన శేఖర్ పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నేత మృతి

రామకుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

స్థానిక తెదేపా సీనియర్ నేత పాపయ్య శెట్టి అనారోగ్యంతో మృతి చెందాడు.మంగళవారం కూటమి నేతలుఆయన మృతదేహానికి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు వెంకటరమణ, ఆనందరెడ్డి, టివి రవి, బాలరాజు, పద్మనాభరెడ్డి, పద్మమ్మ,ఆదిల్, సుబ్రమణ్యం, మురళి,మంజునాథ్,సురేష్, నరసింహులు, అంజి, శ్రీరాములు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

కుప్పం,అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ పైచెక్కునత్తం గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నీలో విజేతలకు మంగళవారం నేతలు బహుమతులు అందించారు. గత మూడు రోజులుగా గ్రామంలో క్రికెట్ టోర్నీ జరగ్గా ఫైనల్స్ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, యూనిట్‌ఇన్‌చార్జ్‌కనకరాజ్,నేతలుమునిరత్నం,తిమ్మప్ప,వార్డుసభ్యుడు బాలు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

పెద్దపంజాణి,అక్టోబర్ 7 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి జయంతిని మండల కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎంపిపి రెడ్డెప్ప మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆది కవి అని ఆయన కవిత్వం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటారన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ రాజన్న, ఎంపిడిఒ బాలాజీ, తహశీల్దార్‌హనుమంతు, నేతలు మురహరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ రుద్రమూర్తి, నేతలు భాస్కర, గంగన్న, చలపతి, గణపతి, ప్రభాకర్,సుబ్రమణ్యంతదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు సామాన్యులకు వరం

కల్లూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ జిఎస్టి తగ్గించడంతో సామాన్యులకు వరంలా మారిందని హెచ్ఎం లోకనాథరెడ్డి అన్నారు. పులిచెర్ల మండలంలోని కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.కార్యదర్శి రమేష్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

పెద్దప ంజాణి, అక్టోబర్ 7 ప్రభాతవార్త పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపిడిఒ బాలాజీ ఆదేశించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించడంతో పాటు క్లోరినేషన్ చేసి నీటిని సరఫరాచేయాలన్నారు. మంచినీటి నాణ్యత తప్పక పరీక్షించాలన్నారు. సిహెచ్ఒ కరుణాకర్, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పేద కుటుంబాల గురించే సిఎం చంద్రబాబు ఆలోచన

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

- ఓటు వేసినా..వేయకున్నా పథకాల్లో లబ్ది.. మహిళల ఆదాయం పెంచేలా చర్యలకు శ్రీకారం !!

కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త రాష్ట్రంలోని పేద కుటుంబాలను పైకి తేవాలనే దిశగా సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం కడ కార్యాలయంలో కడ, ఫ్రంటైయర్ మార్కెట్స్ సంస్థ అధ్వర్యంలో షీ లీడ్స్ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఓట్లు వేసినా వేయకున్నా ప్రజలకు సిఎం చంద్రబాబు ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తున్నారని ఈ విషయం పదిమందికి చెప్పాలన్నారు. మహిళల ఆదాయం పెంచేందుకు కుప్పంలో తగు చర్యలకు సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఇంటినుంచి ఓ పారి శ్రామికవేత్త రావాలనేది సిఎం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం చెందాలన్నారు. బ్యా ంకర్లు కూడా పేదలు, మహిళలకు రూల్స్ అంటూ రుణాలు జాప్యం చేయకుండా సకాలంలో అందించాలని ఆదేశించారు. కుప్పానికి వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయని తద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. సిఎం ఆదేశాలతో కుప్పంప్రాంతంలో మరిన్ని ఉచిత కేన్సర్ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. కుప్పంలో బుధవారం నుంచి తొంభై వేలమందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ నలభై ఏళ్లుగా సిఎం చంద్రబాబునాయుడు కుప్పం అభివృద్ధికి యజ్ఞం చేస్తున్నారన్నారు. అన్ని విధాలా కుప్పాన్ని ఆదర్శం చేస్తారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, వెంకటేష్, రామచంద్ర, పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, ఉదయ్‌కుమార్,సుబ్బు, రెస్కో డైరెక్టర్లు ఆర్యుగం, తులసినాథ్, జనసేన నరేష్ పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు

కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈఓ పెంచల కిషోర్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం ప్రాంగణంలో సుడిగాలి పర్యటనలు ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మరి కొద్ది రోజుల్లో అయ్యప్ప భక్తుల సీజన్ ప్రారంభం కానుండంతో వివిధ ప్రాంతాల నుండి అశేషంగా తరలివచ్చే అయ్యప్ప భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా వాహనాల పార్కింగ్ కోసం బస్టాండు,వ్యక్తి గత మరుగుదొడ్లు, స్నాపు ఘట్టాలు తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా అయ్యప్ప భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఈఓ పెంచల కిషోర్ ఆదేశించారు.అలాగే ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని శానిటేషన్ వారికి సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

మహాయుగానికి తొలి భాష్యకర్త శ్రీ వాల్మీకి

పుంగనూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కృత త్రేతా ద్వాపర కలియుగ సమేత మహాయుగ భాష్యకర్త శ్రీ వాల్మీకి మహర్షి అని, వాల్మీకి మహర్షి రచనతోనే మానవ యుగం ప్రారంభమైందని విశ్రాంత డిఎస్పి కనుమకుంట సుకుమార్ బాబు అన్నారు. శ్రీ వాల్మీకి మహర్షిజయంతి సందర్భంగా పుంగనూరు ముడప్ప క్రాస్ లోని విగ్రహాలను వాల్మీకి, తెలుగు తల్లి, జ్యోతిరావు పూలే విగ్రహాలను పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు ఆవిష్కరించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు మాట్లాడుతూ శ్రీవాల్మీకి మహర్షి రామాయణం రచించడం, శ్రీరామ చంద్రుని సామాన్య మానవుడిగా భూమి పైకి తీసుకురావ

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్టుపై నిరసన

పాకాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త చెవిరెడ్డి అక్రమ నిర్బంధానికి 112 రోజులగా అవుతోంది అని ఆయన ఆరోగ్యం బాగుండాలని, రేపు బుధవారం బెయిల్ రావాలని, పాకాల మండలం, ఆనందగిరి, ఊట్లవారిపల్లె వద్ద వెలసిన ఆ దేవదేవుడు, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి 516 కొబ్బరి కాయలు కొట్టిన వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు మరియు అభిమానులు. ముందుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి చెవిరెడ్డి పేరిట అర్చన చేయించి ప్రత్యేక పూజలు చేసి సుబ్రహ్మణ్యస్వామి భక్తుడైన చెవిరెడ్డికి సుబ్రహ్మణ్యస్వామి దీవెనలు కలగాలని పార్టీ నేతలు ప్రార్థించారు. కూటమి ప్రభుత్వం కుట్రలతో చెవిరెడ్డిని జైలు పాలు చేయడం దుర్మార్గం. అని అందరికీ మంచి చేసే చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించడం దురదృష్టకరం అని కరోనాలో కాపాడిన చెవిరెడ్డిని కటకటాల పాలు చేసిన కూటమి ప్రభుత్వం తగదు అన్నారు.

సీఎంని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త: తన తమ్ముడు నారా రామమూర్తి నాయుడు ప్రథమ వర్ధంతిలో పాల్గొనేందుకు నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ హెలిప్యాడ్ వద్ద మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి వీడ్కోలు పలికారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందనలు

పుత్తూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త: ఎన్‌సీసీ వలన విద్యార్థిని, విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, మానసిక దృఢత్వం అలవాడతాయని ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి అన్నారు. సెప్టెంబరు 8 నుంచి 17 తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగేటటువంటి ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్(ఐజీసీ) శిక్షణకు పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారు. తృతీయ బీ కామ్ విద్యార్థి జె.శేషాద్రి, తృతీయ బీబీఏ విద్యాభ్యాసం చేస్తున్న పి.లావణ్య, ద్వితీయ బీఎస్సీ విద్యాభ్యాసం చేస్తున్న పి.గీత అనే విద్యార్థిని విద్యార్థులు ఎన్‌సీసీలో హైదరాబాద్‌లో సెప్టెంబరు 8 నుంచి 17 వరకు జరగబోయే ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్ ఐజీసీ శిక్షణకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ శిక్షణలో ఎంపికైనటువంటి విద్యార్థిని, విద్యార్థులు ఫ్రీ రిపబ్లిక్ డే క్యాంపు(ఫ్రీ ఆర్‌డీసీ)లో పాల్గొంటారని ఎన్‌సీసీ అధికారి ఎం.శ్రీనివాసులు అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటేశ్వరయ్య, ఎన్‌సీసీ అధికారి ఎం.శ్రీనివాసులు, వి.వాసవి, పి.వెంకటేశన్, పి.గాయత్రి, తదితర అధ్యాపకులు, ఐజీసీ శిక్షణకు ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబునాయుడుని కలసిన విజయబాబు

పుత్తూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త: తన తమ్ముడు నారా రామమూర్తి నాయుడు ప్రథమ వర్ధంతిలో పాల్గొనేందుకు నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీరాష్ట్రకార్యనిర్వాహకకార్యదర్శి పోతుగుంట విజయబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

సీఐటీయూ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి

కేవీబీ పురం, అక్టోబరు 7 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలో 13,14 తేదీల్లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కార్మికులు సమస్యల మీద పోరాటం చేసిన ఘనత సీఐటీయూ కార్మికుల సమస్యలమీద రూపొందించుకుని పెద్ద ఎత్తున పోరాటానికి రూపొందించాలని జిల్లా మహాసభ జరుగుతుందని తెలియజేశారు. కావున మండలంలోని కార్మికులు పాల్గొని మహా సభలను జయప్రదంచేయాలనిఆయనకోరారు.ఆశ కార్మికులు రాధిక, మానస రాణి తదితరులు పాల్గొంటారన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు 21వ తేదీ వరకు పొడిగింపు

తిరుపతి విద్య అక్టోబర్ 7 ప్రభాత వార్త: 2026 -2027 విద్యా సంవత్సరానికి 9 మరియు 11వ తరగతులలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును అక్టోబర్ 21, 2025 వరకు పొడిగించారు.ఈ విషయాన్ని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల అధినేత డా.యన్.విశ్వనాథ రెడ్డి వెల్లడించారు.నవోదయ ప్రవేశ పరీక్షలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విశ్వం విద్యా సంస్థలు ప్రతి ఏడాది రాష్ట్ర,జాతీయ స్థాయిలో విశిష్ట ఫలితాలు సాధిస్తున్నాయని ఆయన తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు మరియు మరిన్ని వివరాల కోసం విద్యార్థులు,తల్లిదండ్రులు తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ ఇనిస్టిట్యూట్ ను సంప్రదించ వచ్చని,లేదా 86888 88802 / 93999 76999 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

రవిశంకర్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

తిరుపతి విద్య, అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సివిల్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి బి.రవిశంకర్ రెడ్డికి డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు సిఈ రాజా మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్య డివి. ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఎక్స్పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ మెకానికల్ అండ్ డ్యూరబిలిటీ ప్రాపర్టీస్ ఆఫ్ ఫ్లై యాష్ బేస్డ్ జియో పాలిమర్ కాంక్రీట్ బ్లెండెడ్ విత్ జీజీబిఎస్ అండ్ లైమ్ క్యూర్డ్ ఎట్ అంబిఎంట్ టెంపరేచర్" అనే అంశంపై పరిశోధన గ్రంథన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు.ఇందుకుగాను బి.రవి శంకర్ రెడ్డి కి డాక్టరేట్ డిగ్రీ ని ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆచార్యులు, పరిశోధకులు,అకడెమిక్ కన్సల్టెంట్లు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

రామాయణాన్ని చదివితే తల్లిదండ్రుల వాత్సల్యం అర్థమవుతుంది

తిరుపతి విద్య ,అక్టోబర్ 7 ప్రభాతవార్త: పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం వారు సింగపూర్ తెలుగు సమాజం, సింగపూర్,మలేషియా తెలుగు సంఘం, మలేషియా వారితో కలిసి వాల్మీకి జయంతిని అంతర్జాతీయ అంతర్జాలం ద్వారా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ రామాయణ కావ్యాన్ని నైతిక,ఆధ్యాత్మిక సూత్రాల మేళవింపుతో వాల్మీకి రచించారన్నారు. రత్నాకరుడు అనే సామాన్య బోయవాడు రామనామ మంత్ర జపంతో వాల్మీకి మహర్షిగా మారడం రామనామ గొప్పతనం అని అభివర్ణించారు. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని చదివిన వారికి తల్లిదండ్రుల వాత్సల్యం అర్థమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ నుండి శ్రీనివాసుల రెడ్డి, జ్యోతి,మలేషియా నుండి డా.అచ్చయ్య కుమారులతో పాటు 25 దేశాల ప్రతినిధులు కళాశాల అధ్యాపకులు డా.కస్తూరి,డా.శోభ,డా. అన్నమ్మ,డా.పద్మిని,డా. విజయకుమారి,డా. జయశ్రీ డా.శిరీషలతో పాటు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ని కలిసిన టీడీపీ నేతలు

భాకరాపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: మంగళవారం కుటుంబ సమేతంగా నారావారిపల్లి కి వచ్చిన మంత్రి లోకేష్ ని చిన్నగొట్టిగల్లు టీడీపీ నేతలు కొట్టే శివకుమార్, వైస్ ఎంపీపీ సునీత దామోదరం మర్యాద పూర్వకంగా కలిశారు లోకేష్ వారిని అభినందించి పార్టీ అభివృద్ధికి పనిచేయాలని అన్నారు.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి దాడిపై నిరసన

సత్యవేడు, అక్టోబరు 7 ప్రభాతవార్త:

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి అమాను షమని సత్యవేడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశులు యాదవ్ అన్నారు. మంగళవారం భోజన విరామ సమయంలో దాడిపై స్థానిక జ్యూడీషియల్ కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశులు యాదవ్ మాట్లాడుతూ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ వ్యవస్థకు రక్షకుడిగా, అధిపతిగా నిలిచే ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్యం విలువలపై నేరుగా జరిపిన దాడిగా చూడాల్సి ఉందన్నారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై జరిగినదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వీరిని భయపెట్టే ప్రయత్నం చేయడం, స్వేచ్ఛ న్యాయ వ్యవస్థను కూల్చే ప్రయత్నమే అన్నారు. కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు పీడీ వెంకటేశులు(మధు), ముని చంద్ర శేఖర్, జానయ్య, మునిశేఖర్, మహేష్, రాజేష్, శివానందయాదవ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తిపై దాడిని ఖండించిన సీపీఎం

సత్యవేడు, అక్టోబరు 7 ప్రభాతవార్త:

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ జవాయిపై సోమవారం జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండిం చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం సత్యవేడు మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దాసరి జనార్ధన్ మాట్లాడుతూ సాక్షాత్ సుప్రీం కోర్టులోనే మతోన్మాదులు రెచ్చిపోతూ ధర్మాసన అధిపతిపై ఇలా దాడులకు తెగబడడం దారుణమన్నారు. యావత్‌భారతదేశ దళితులపై, ప్రజాస్వామ్యంపై భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి నెల్లూరు రమేష్, పార్టీ మండల నాయకులు అరుణాచలం, తిరుమలరెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, మునస్వామి, రాము, లక్ష్మి, కొల్లాపురి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో లక్షల్లో ఆస్తి నష్టం



వడమాలపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త: వడమాల పేట మండలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా లక్షలాది రూపాయలు ఆస్తి నష్టం జరిగింది. మంగళవారం ఉదయం 11.30 గంటలసమయంలో వడమాలపేట సబ్‌స్టేషన్‌లో లైన్‌ట్రిప్ అయింది. సమస్య తెలుసుకోకుండా విద్యుత్‌ను పునరుద్ధరించడంతో ఒక్క సారిగా హై ఓల్టేజీ విద్యుత్ సరఫరా రావడంతో స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు కాలిపోయి పేలి పెద్ద శబ్దం రావడంతో ఆఫీసులో ఉన్న అధికారులు, ప్రజలు భయాభ్రాంతులకు గురై ఆఫీసు బయటకు పరుగులు తీశారు. అలాగే పరిసరాల్లోని షాపుల్లోని ఫ్రిడ్జ్‌లు, విద్యుత్ మీటర్లు మాడిపోయాయి. తహసీల్దార్ జరీనా, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తాత్కాలికంగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు.

విద్యాశాఖ అధికారులచే జీఎస్టీపై అవగాహన సదస్సు

కేవీబీపురం, అక్టోబరు 7 ప్రభాతవార్త: ప్రస్తుతం కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియ పూర్తయిన తరువాత పాత భూ సర్వే నంబర్లను తొలగించి వాటి స్థానంలో ఎల్‌పీఎం సంఖ్య కేటాయించడం జరుగుతుందని ఎంతవో తెలిపారు.మంగళవారం మండల కేంద్రమైన కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో-2 రవికుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పన్ను తగ్గింపు వల్ల విద్యార్థులకు ఎలాంటి మేలు జరుగుతుందో తెలియజేశారు. విద్యార్థులు కొనేటటువంటి పుస్తకాలు, నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు తదితర వస్తువులపై జీఎస్టీ తగ్గించినట్టు తెలియజేశారు. తద్వారా చదువుకోవడానికి విద్యార్థిని, విద్యార్థులకు తక్కువ ఖర్చు అవుతుందని డబ్బు ఆదాయం అవుతుందని కూడా తెలియజేశారు. వ్యాసరచన పోటీలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు!

రేణిగుంట అక్టోబర్ 7 ప్రభాతవార్త రేణిగుంట పంచాయతీ పరిధిలోని ఒడ్డిమిట్ట 167 బూత్ ప్రాంతంలో పంచాయతీ సిబ్బంది పైపులైన్ల కోసం పెద్దపెద్ద గోతులు తీశారు... వీటిని పూడ్చడం పూర్తిగా విస్మరించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు రోడ్డుపై నడవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు తవ్వి వారాలు కావస్తున్న పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం అందర్నీ విస్మయానికి గురిచేస్తుంది. ప్రతిరోజు ఈ రోడ్డుపై అనేకమంది పిల్లలు పాఠశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఈ దారిని ఆ ప్రాంత ప్రజలు వినియోగిస్తారు. రోడ్డుపై పెద్ద ఎత్తున పైపులైన్ల కోసం తీసిన గుంతల మట్టి పర్వతాల మాదిరి పేరుకుపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. దీనికి తోడు ఈ మధ్యకాలంలో విపరీతమైన వర్షాలు పడడంతో గుంతల్లో నీరు నిలిచి రోడ్డుపై వేసిన మట్టి దిబ్బలు కరిగి బురదమయంగా మారడంతో చిన్నారులు పడి గాయాలపాలు అవుతున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలని లేని పరిస్థితిలో ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని ఆ ప్రాంతవాసులు హెచ్చరిస్తున్నారు.

సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై దాడి రాజ్యాంగ విరుద్ధం

రేణిగుంట అక్టోబర్ 7 ప్రభాతవార్త భారతదేశ సర్వోత్తమ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగ విరుద్ధమని జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ వ్యాఖ్యానించారు. రేణిగుంట మండలం జి పాలెం గ్రామానికి చెందిన అంబేద్కర్ స్టార్ కృష్ణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా తిరుపతి జ్యోతిరావు పూలే విగ్రహం నుండి జిల్లా కోర్టు సముదాయాల వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టార్ కృష్ణ మాట్లాడుతూ భారత సర్వోత్తమ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దళితులపై పల్లెటూర్లలో జరిగే దాడులు చివరకు సర్వోత్తమ న్యాయస్థానం వరకు వెళ్లడం బాధాకరమైన సంఘటన అన్నారు. దాడి చేసిన వ్యక్తిని ప్రజల సమక్షంలో ఉరితీయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో తిరుపతి అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్, ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, దళిత సాహిత్య రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ధన శేఖర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నకేశవ, ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రఫీ హిందుస్థాని, గోపాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

డప్పు కళాకారులను ఆదుకోండి..

రేణిగుంట అక్టోబర్ 7 ప్రభాతవార్త రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం డప్పు కళా కారుల మహాసభ జరిగింది. డప్పు మోతలతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం మారు మోగింది. డప్పు కళాకారుల సమస్యలపై మహాసభలో అనేక తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యంగా డప్పు కళాకా రులకు పింఛను 4వేల నుండి 7వేలకు పెంచాలని, ప్రతి డప్పు కళాకారుని కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలని, డప్పు కళాకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, డప్పు కళాకారులకు బస్సు రైళ్లలో ఉచితంగా ప్రయాణించే ఏర్పాట్లు చేయాలని, ప్రతి డప్పు కళాకారునికి గుర్తింపు కార్డులు, వ్యవసాయం చేసుకోవడానికి రెండు ఎకరాల పొలం ఇవ్వాలని సభలో తీర్మానించారు. తీర్మానాలను వినతి పత్రంలో పొందుపరుస్తూ ఎంపీడీవో రవి కి వినతి పత్రం సమర్పించారు. మహాసభనందు పాల్గొన్న వారిలో ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య, పెద్ద సంఖ్యలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భారతమ్మను పరామర్శించిన టీడీపీ నాయకులు

కేవీబీ పురం, అక్టోబరు 7 ప్రభాతవార్త: కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుకున్న కేవీబీ పురం మండలం మాజీ సర్పంచ్ కె.భారతమ్మ ఇంటికి వెళ్లి టీడీపీ నాయకులు పరామర్శించారు. తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా టీడీపీ నాయకులు ఆమె ఆరోగ్యంపై విషయాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తెరణి జయరాంరెడ్డి, సత్యవేడు టీడీపీ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, నంది కేశవులునాయుడు, రామచంద్రయ్య, ఆరె సర్పంచ్ దాము, వెంకటేష్, పరంధామరెడ్డిలు కలసి పరామర్శించారు.

కార్యకర్తలే పార్టీకి అండ - ఎమ్మెల్యే

సత్యవేడు, అక్టోబరు 7 ప్రభాతవార్త:

సత్యవేడు నియోజకవర్గం టీడీపీ అధికారప్రతి నిధికి నాగరాజును ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శించారు. వరదయ్యపాళెం మండలం పెద్ద పాండూరు గ్రామానికి చెందిన తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి సమాధి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి బర్డ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం మంగళవారం సాయంత్రం తిరుపతి బర్డ్స్ ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న సమాధి నాగరాజు పరామర్శించారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయనతో పాటు ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు

సంస్కృత వర్సిటీలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

తిరుపతి విద్య అక్టోబర్ 7 ప్రభాత వార్త: ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాన్ని వర్సిటీ లోని శ్రీ వాల్మీకి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి,వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా మానవుని యొక్క జీవితకర్తవ్యాన్ని చాలా చక్కగా వర్ణించి ముందుకు తీసుకెళ్లారని తెలియజేశారు.రామునివలె జీవించాలి రావణుని వలె కాదనే సందేశం ద్వారా రాముని వలే సద్గుణాలు కలిగి సమాజసేవ,గృహ బాధ్యత,చెయ్యవలసిన కర్తవ్యం మొదలైన విషయాలని రామాయణంలో ఎంతో చక్కగా వర్ణించారని, రామాయణం మానవ జీవన విధానానికి ఒక దిక్సూచి అని తెలియజేశారు.అనంతరం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్లా మాట్లాడుతూ రామాయణం ద్వారా మానవుని జీవన మనుగడ ఎంతో అద్భుతంగా రాముని ద్వారా చక్కగా వర్ణించి చేయవలసినటువంటి, జీవించవలసినటువంటి విధానాన్ని మనకు కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ లోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగమ్మతల్లి కాపాడమ్మా!

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 7 ప్రభాతవార్త :శ్రీకాళహస్తి మండలం రామానుజపల్లి గ్రామంలో జరిగిన గంగమ్మ జాతరకు తెలుగుదేశం నాయకుడు చెంచయ్యనాయుడు హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలుజరిపించారు.అమ్మా కాపాడమ్మ, పంటలు బాగా పండించమ్మా అంటూ పూజలుజరిపారు.ఆయనతో పాటు జగన్నాధం నాయుడు, రాఘవులు,చలతి, రమేష్‌నాయుడు, కృష్ణమనాయుడు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

పుదిపట్ల పాఠశాలకు రూ.10లక్షలు మంజూరు

తిరుపతిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామ పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి రూ.10లక్షల రుపాయాల నిధులను మంజూరు చేసారు. ఈ మేరకు ఎంపిటిసి భర్త శ్రీకాంత్ మంజూరూ ఉత్తర్వుల పత్రాన్ని ఎంపిపి చేతుల మీదగా మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పుదిపట్ల పాఠశాలలో ఒక రూమ్ శిధిలావస్థకు చేరుకోగా, ఉన్న మరో రూమ్ స్లాబ్ మరమ్మత్తుకు గురై ఉందని, శిధిలావస్థకు చేరుకున్న గదిని తొలగించి, మరోగదికి మరమ్మత్తు చేయించుటకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో నీళ్ళు నిలిచి, విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించాయని ఎంపిటిసి భర్త శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేసారని తెలిపారు. దీనిపై స్పందించిన మండలాధ్యక్షుడు పాఠశాల మరమ్మత్తుకు, శిధిలావస్థలో వున్న భవనాన్ని తొలగించుటకు, పాఠశాల ఆవరణలో మట్టిత్రోలుటకు గాను మండల నిధులు రూ.10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ వైకాపా సీనియర్ నేత ఉపేంద్రరెడ్డి, దూదేకుల సంక్షేమ సంఘం నేత కరమల్ల వల్లీ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు సిజెఐపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

పాకాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త తిరుపతి జిల్లా పాకాల మండలం అంబేద్కర్ భవన్‌లో మంగళవారం రోజున అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు కార్యదర్శిలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దళితులపైన మరియు దళిత ఉద్యోగుల పైన దాడులు జరుగుతూ ఉన్నాయి నేటికి వివక్షత అంటరానితనంతో దళితుల ఆత్మగౌరవ దెబ్బ తింటుందని వారు వాపోయారు. భారతదేశ విముక్తి ప్రదాత డాక్టర్ అంబేద్కర్‌ని అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానించడమే అని అన్నారు. ప్రజాస్వామ్య వాదులారా దళితులుపై దాడులు ఖండించండి భారత రాజ్యాంగాన్ని కాపాడండి నేటి విద్యావంతులపై పరోక్ష ప్రత్యక్ష ధాడిని ఖండించండి అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ సభ్యులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం

తిరుపతి, రవాణా, అక్టోబర్ 7 ప్రభాతవార్త న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి ఒక లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణమని. హైకోర్టు న్యాయవాది, లీగల్ సెల్ కో ఆర్డినేటర్ ఎన్. రాజారెడ్డి పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలు, వ్యక్తి ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి ఈరోజు సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఒక లాయర్ ప్రత్యక్షంగా దాడి చేయాలని ప్రయత్నించటమేనన్నారు. ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కార్పెంటర్స్ సమస్యల ప

తప్పుడు కేసులు బనాయిస్తే...పోలీసుస్టేషన్లు ముట్టడిస్తాం

- వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: గత 16 నెలలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెడుతున్నారని వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తనకు సిఇసి సభ్యునిగా పదవి వచ్చిన సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డికి, జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, మాజీమంత్రులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డికి, అనిల్‌కుమార్ యాదవ్‌కు, వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి, గూడూరు సమన్వయకర్త మేరిగ మురళీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులపై దొంగ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇకపైన అలా జరిగితే ఆయా పోలీసుస్టేషన్లను వైసీపీ శ్రేణులంతా కలిసి ముట్టడిస్తామని చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసిందని, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధా కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, ఉప్పల ప్రసాద్‌గౌడ్, వెంకటాద్రి, ప్రభాకర్, వేణురెడ్డి, అల్లంపాడు ఉప సర్పంచ్ దేవరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్యాంప్రసాద్‌రెడ్డి తన కాన్వాయ్‌తో అల్లంపాడు గ్రామానికి బయలుదేరి వెళ్లారు.

గూడూరు డివిజన్

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

గూడూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు మునిమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా కీర్తిశేషులు పూడి ప్రసన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పూడి విజయకుమార్, సాయి తేజ్, చక్రధరని, భావేష్ ప్రసాద్, కార్తికేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్సీ

గూడూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: చేగువేరా ఫౌండేషన్, రాయల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎల్.సి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ క్రీడాకారుల కోసం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిగిరీష్,సురేష్ బాబు,హాకీ కోచ్ దీపక్ ఆకాష్, ఎం.రాజేష్ కుమార్, నజీర్, కిషోర్, నందవరం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మూతపడ్డ పశు వైద్యకేంద్రం

దొరవారి సత్రం,అక్టోబర్ 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామంలో వేనాటి సుబ్బారెడ్డి పశువైద్యం కేంద్రంలో పశువులు ఉండాల్సిన కేంద్రంలో బీరు సీసాలు మందు బాటిల్‌తో నిండిపోయి ఉన్నాయి. ఆ చుట్టూ ప్రక్కల గ్రామాల్లో దాదాపు 500పైగా జీవాలు ఉన్నాయని కానీ ఆ చుట్టుపక్కల ఉన్న ఒకే ఒక పశు వైద్యశాల మాత్రం ఎప్పుడు మూతపడి ఉంటుందని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మావిళ్ళపాడు వేనాటి సుబ్బారెడ్డి పశువైద్య కేంద్రం వద్ద డాక్టర్ అందుబాటులో ఉండడం లేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీని పైన అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

పర్యావరణాన్ని కాపాడవలసిన వాల్టా చట్టం ఎక్కడ?

దొరవారి సత్రం,అక్టోబర్ 7 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండలం తనియాలి చెరువు కట్టుపై ఉన్న వేపవృక్షాలను, పర్యావరణ కాపాడవలసిన నాయకుడు వాటిపై వచ్చే సంపద కోసం వేప వృక్షాలను నరికి వేయడం ఏంటని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ చెరువు కట్టపైన దైవంగా భావించి నిత్యం పూజలు చేస్తూ వారి యొక్క పిల్లల పుట్టి వెంట్రుకలు, వేపచెట్టు వద్ద తీసుకుంటామని అది నరకద్దని ఎంత మొరపెట్టుకున్న వినకపోవడం చాలా బాధాకరమైన విషయం అని కొందరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు పర్యా వరణాన్ని కాపాడేందుకు వాల్టా చట్టాన్ని తీసుకొచ్చిన ఈ చట్టం ఇప్పటివరకు ఎక్కడ వర్తించకపోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.

పిల్లల ఆరోగ్యం కోసం తల్లిపాలు శ్రేయస్కరం

వెంకటగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: పిల్లలు పుట్టిన వెంటనే తల్లిపాలిస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని సిడిపివో శంషాద్ బేగం తెలిపారు. పట్టణంలోని బంగారుపేటలోని అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రయ పోషణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంట లోపల తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ టీవీఎస్ ప్రతినిధి జైన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన దేవుడు మాన్యం రైతులు

వాకాడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఈ నెల 6వ తేదిన జరిగిన దేవుడు భూమి వేలంపాట ఏ విధంగా జరిగిందో, ఈ విధంగా ఎవరు చేస్తుతో, ఎవరు గొడవలు పెడుతున్నారో రామన్నకి రైతులు వివరించారు. మంగళవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వాకాడు గ్రామపంచాయతీలోని హరిజనవాడకు చెందిన రైతులు మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం రైతులు ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన వేలంపాటలో వారి ఇష్టాసారంగా జరుగుతున్న సందర్భంలో మీరు ఏమి చెప్పారో తెలియదు కానీ వేలంపాట అకస్మాత్తుగా రద్దు చేశారని చెప్పారు. ఇదివరకు ఇదే తెలుగుదేశం పార్టీ ఇష్టానుసారంగా వేలం పాట వేస్తే మీరు మా పక్షాన ఉండి పద్ధతి ప్రకారం చేయించి అర్హులందరికీ దేవుడు మన్యం ఇప్పిచ్చినారని చెప్పారు. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా ఏ విధంగా అయినా నాకు తెలియ చేయవచ్చు అని నేదురుమల్లి కుటుంబం మీకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు.

వాల్మీకి అడుగుజాడల్లోనే

సనాతన ధర్మమార్గం అనుసరణీయం

తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్త: వాల్మీకి మహర్షి చూపించిన సనాతన ధర్మమార్గం, నైతికత ధైర్యం,ధర్మబద్ధత నేటి తరానికి ఆదర్శనీయమని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం స్విమ్స్ కూడలిలోని ఆయన విగ్రహానికి అభిషేకం చేసి పూజలు చేశారు. పుష్పాంజలి ఘటించి ఆయన రామాయణ రచనలో మహత్యాన్ని సమాజానికి విలువైన సందేశం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చిగోరా నాయకుడు హనుమంతరావు, రంగస్థలి కళాకారులు తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, శాంబోలు హరినాథ్, చంద్రబాబునాయుడు, నాగరాజు, సురేష్‌స్వామి, లవ్‌లీవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గోవిందధామం పరిశీలించిన మంత్రి నారా లోకేష్

చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: చారిత్రత్మక చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. చంద్రగిరిలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని దాతల సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గోవిందధామంను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు గోవిందధామం నిర్మాణం పట్ల భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలను, పార్టీకి లభించే ప్రతిష్టను ఎంఎల్‌ఏ పులివర్తి నాని వివరించారు. గోవిందధామం పూర్తయితే నియోజకవర్గానికే ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ క్రమంలో మహాప్రస్థానం కమిటీ సభ్యులు డాక్టర్ కెపిఎస్ వాసు, టిడిపి మండల మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్, వేణు, పంచాయతీ ఈఓ చంద్రశేఖర్ రెడ్డిలను ఆయనకు పరిచయం చేశారు.

ఆలయాధికారుల తీరు మారదా? : మాజీ ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త: భక్తుల కోసం దేవాలయ నిధులతో ఏర్పాటు చేసిన షెడ్లను పార్కింగ్‌గా మార్చుకోగా అధికారులు పట్టించుకోవటం లేదని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తీశ్వ రాలయ తీరు మారదా? అంటూ ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు ఎండలను తట్టుకోలేక కాళ్ళు బొబ్బలెక్కుతుండగా శాపనార్థాలు పెడుతుంటే స్పందించి మొదట ఎర్రతివాచి పరచారని, అయితే అది ఎంత మాత్రం ఉపయోగపడలేదని గ్రహించి షెడ్డులను ఏర్పాటు చేయటం భక్తుల పట్ల వారి గుర్తింపుకు అభినందించాల్సిందే అన్నారు.ఇక్కడ ఏం చేయాలనే అంశాన్ని మొదటే గుర్తించాల్సిన అధికారులు రకరకాలుగా భక్తులు సమర్పిస్తున్న కానుకలను దుర్వినియోగం చేయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. లక్షలు వెచ్చించి షెడ్లు కార్లు పార్కింగ్ చేసుకోవటానికా?అని ప్రశ్నించారు. 'నీడలో కార్లు! ఎండలో కాళ్ళు కాల్చుకుంటూభక్తులా? అని ప్రశ్నించారు.అధికారులు ఎసి గదుల్లో పరిపాలన మాని లక్షలు వెచ్చించిన పథకాలు ఎలా దుర్వినియోగమౌతున్నాయో? గమనించాలని అధికారులు మొద్దునిద్ర నుంచి మేల్కొనాలని కోరారు.

పదో తేదీ నుండి బోధనేతర పనులు చేయకండి

వెంకటగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : ఈ నెల 10 నుండి అన్ని బోధనేతర పనులు బహిష్కరణ చేస్తామని ఫ్యాప్టో సంఘాల నాయకులు తెలిపారు. పాఠాలు చెబుతాం..! మా పిల్లలకి భోజనం పెడతాం..! కానీ ఏ బోధనేతర పనులు చేయమని స్పష్టం చేశారు. విద్యాశక్తి కార్యక్రమం బహిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 వంటి రాజకీయ కార్యక్రమాలు పాఠశాలలో జరగనివ్వం అని చెప్పారు. బోధనేతర పనుల బహిష్కరణపై ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్లకు, డిఇఓలకు మెమోరాండం ఇవ్వాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సిపిఎస్ పై సరైన నిర్ణయం చేయకుంటే మరో బి ఆర్‌టిఎస్ ఉద్యమం తధ్యం అన్నారు. ప్రత్యక్ష పోరుబాటకు ఉపాధ్యాయులు ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. విజయవాడ ధర్నాలో వెంకటగిరి ఫ్యాప్టో నాయకులు ఆదినారాయణ, సోమశేఖర్, సాయిరామ్, హరిబాబు, రమేష్, ఇ.వి రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుని చొరవతో సప్లై ఛానల్‌కు మోక్షం

బాలాయపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: సాగునీటి సంఘం అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు చొరవతో అధ్వానంగా ఉన్న కయ్యూరు చెరువు సప్లై ఛానల్‌కు మోక్షం కలిగింది. మండలం కయ్యూరు చెరువుకు వచ్చే సప్లై ఛానల్ 9 కిలోమీటర్ల పొడవునా జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఈ పనులతో తెలుగు గంగ కాలువ, కైవల్య నది నుంచి కయ్యూరు చెరువులోకి నీరు వచ్చేందుకు మార్గం మార్గం సుగమమైనది. కాలువ పొడవునా పెరిగిన తుంగ, చెట్లు, ముళ్ళ పొదలను భారీ యంత్రాలతో తొలగిస్తున్నారు. తొలగించకపోవడంతో పూడుకుపోయిన కయ్యూరు చెరువుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రూ.4.95 లక్షల ఎఫ్‌డిఆర్‌ఎస్ నిధులు మంజూరు కావడంతో కయ్యూరు సప్లై ఛానల్ జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జలవనరుల శాఖ ఏఈ శివ ప్రసాద్ పనులను పర్యవేక్షించారు. ఈ చెరువు ద్వారా కయ్యూరు, అక్క సముద్రం, వెంగమాంబపురం, యాచవరం, బాలాయపల్లి రైతులు ఐదువేల ఎకరాల వరకు వరి, నిమ్మ వంటి పంటలు సాగు చేసుకుంటారు. కయ్యూరు సాగునీటి సంగం అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి, పూడికతీత పనులు పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే రామకృష్ణ చొరవతో కూటమి ప్రభుత్వం రైతుల కోసం జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టిందని అన్నారు.

గవాయిపై దాడిని ఖండించిన ఎంపీ

వెంకటగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా ఆందోళన కలిగించిందని, న్యాయం, రాజ్యాంగ విలువలను గౌరవించే ప్రతి భారతీయుడి మనస్సాక్షిని కదిలించిందని ఆయన తెలిపారు. ఈ దాడి ఒక వ్యక్తిపై జరిగినదిగా కాకుండా, భారత న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా చూడాలని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు.

లోకేష్‌ను కలిసిన ఎంఎల్‌సి బల్లి

వెంకటగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు సంవత్సరిక కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌కి రేణిగుంట విమానాశ్రయంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఆత్మీయ స్వాగతం పలికారు. మంత్రి లోకేష్‌కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతించారు. మంత్రితో ఎమ్మెల్సీ పలుఅంశాలను చర్చించారు.

శ్యాంప్రసాద్‌రెడ్డికి అడుగడుగునా నీరాజనం

కోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా శ్యాంప్రసాద్‌రెడ్డి తొలిసారిగా మంగళవారం కోట మండలానికి విచ్చేడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పేర్నాటి యూత్ సభ్యులు విద్యానగర్‌లో ఘనస్వాగతం పలికారు. విద్యానగర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి శ్యాంప్రసాద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కోట క్రాస్ రోడ్డులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి కోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్‌రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నరమాల వెంకట రమణయ్య, ప్రసాద్ గౌడ్, అల్లంపాడు సర్పంచ్ ఈశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ దేవరాల రాంబాబు, జలసంఘం అధ్యక్షుడు రాజారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

గూడూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై సుప్రీంకోర్టులో జరిగిన దాడి హేయమైన చర్య అని గూడూరు కె.వి.పి.ఎస్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద కె.వి.పి ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కె.వి.పి.ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు, సామాజిక ఉద్యమ కారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు పామంజి మణి, గుర్రం రమణయ్య, గండి కోట మధు, దారా కోటేశ్వర రావు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కామినేయనిపల్లెలో జలజాతర

పలమనేరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త: బైరెడ్డిపల్లె మండలం కామినేయనిపల్లెలో మంగళవారం గ్రామస్తులు జలజాతర నిర్వహించారు. ఏళ్ళ తరబడి నిండని చెరువు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తి స్థాయిలో నిండి మొరవ పోతుండడంతో ఆనందోత్సాలు మిన్నుముట్టాయి. ఒక సారి చెరువు పూర్తి స్థాయిలో నిండితే రెండేళ్ళ వరకు వర్షాలు లేక పోయినా బోర్లలో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఉండవు. ఈ పరిస్థితిలో చెరువువద్ద గంగమ్మతల్లికి పొట్టేళ్ళు బలి ఇచ్చి పండుగ చేసుకున్నారు. మహిళలు హరతులిచ్చి పూజలు చేశారు. చెరువులో ఎల్ల వేళలా నీరు నిల్వ ఉండాలని సస్యశ్యామలంగా పంటలు పండాలని గంగమ్మ తల్లి కరుణించాలని కోరుతూ, అక్కడే వంటలు వండి గ్రామస్తులు సామూహిక విందు భోజనాలు చేశారు.

పలమనేరుకు అవార్డుల పంట

పలమనేరు టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పలమనేరుకు అవార్డుల పంట లభించింది. రాష్ట్ర స్థాయిలో పలమనేరు మున్సిపాల్టీకి, జిల్లా స్థాయిలో పలమనేరు ఏరియా ఆసుపత్రికి, పలమనేరు పరిరక్షణ సమితికి ఈ అవార్డులు లభించాయి. పలమనేరులో పారిశుద్యం, తాగునీటి సరఫరా, వివిధ అభివృద్ధి పనులు, పన్నుల వసూళ్ళు, కాలనీల్లో కనీస వసతుల కల్పన,మొక్కలు నాటడం తదితర అంశాలపై పలమనేరు మున్సిపాల్టీకి రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును విజయవాడలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మున్సిపల్ కమీషనర్ కెవి రమణారెడ్డి అందుకున్నారు. పలమనేరు ఏరియా ఆసుపత్రిలో పారిశుద్యం, రోగుల సంక్షేమం, వసతుల కల్పన, 108 వాహనాల సేవలు, ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు సత్వర చికిత్సలు తదితర అంశాలపై జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి మమతారాణి అందుకున్నారు. మున్సిపాల్టీకి తగిన సూచనలు సలహాలు అందజేయడం తదితర అంశాలపై జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరసింహులు అందుకున్నారు. ఒకే సారి పలమనేరుకు మూడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవార్డులు రావడం సంతోషదాయకమని పలువురు కొనియాడుతున్నారు.

ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్

తిరుపతి, రవాణా అక్టోబర్ 7 ప్రభాతవార్త : వాల్మీకి మహర్షి ఆదికవి, మహాకవి, మహనీయులు అని, వారి జీవితం ఆదర్శనీయం మరియు స్ఫూర్తి దాయకమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడి నజిల్లా స్థాయి వాల్మీకి జయంతి కార్యక్రమంలో వివిధ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, ఏడి సర్వే అరుణ్ కుమార్ సాంఘిక మరియు బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆ లెక్కలన్నీ బయటపెడతాం...భూమనపై భాను ఆగ్రహం

తిరుమల,అక్టోబర్7ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన అవకతవకలను బయటపెడతామని బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి సవాల్ విసిరారు. స్వామివారి శేషవస్త్రం ఎక్కడికెళ్ళి ందని ఆయన ప్రశ్నించారు. శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడని భూమనపై మండిపడ్డారు. ఆయన హయాంలో జరిగిన అన్ని అక్రమాలకు సంబంధించి లెక్కలన్నీ త్వరలోనే బయటపెడతామనని హెచ్చరించారు. మంగళవారం తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ స్వామివారి ప్రతిష్టను ఉద్దేశపూర్వకం గానే దిగజార్చేలా భూమన కొన్నాళ్ళుగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇదీ ఎంతమాత్రం సరికాదన్నారు. కోట్లాదిమంది హిందు భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిపై తప్పులు వెతకడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. నిబంధనల ప్రకారం గాకుండా ఆయన ఇష్టాను సారంగా ఆయన హయాంలో స్వామివారి శేషవస్త్రం ఎవరికి చేరిందో,ఆలయం నుండి ఎలా బయటకు వెళ్ళిందో తమ వద్ద సమాచారం ఉందని స్పష్టం చేశారు.

శివయ్య సేవలో...రెగ్యూలరీ కమిటి కమిషనర్

శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యూలరేషన్ కమి షన్ ఛైర్మెన్ పివిఆర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లసేవలో పాల్గొన్నారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. వారికి ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, విద్యుత్‌శాఖ అధికారులు జయప్రకాష్, ఎఇఇ చెంచుకృష్ణలు స్వాగతంల పలికారు.

పల్లినేని కుటుంబానికి లోకేష్ పరామర్శ

చంద్రగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త: డిసిఎంఎస్ ఛైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కుటు ంబ సభ్యులను మంగళవారం ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. తన పినతండ్రి దివంగత మాజీ ఎంఎల్‌ఏ నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరిక కార్యక్రమా నికి సోమవారం రాత్రి నారావారిపల్లికి చేరుకు న్నారు. ఆనారోగ్యంతో మరణించిన పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు మంగళవారం ఉదయాన్నే నారావారిపల్లి నుండి రోడ్డు మార్గాన కారులో పనపాకం పంచాయతీ, గడ్డంవారిపల్లిలోని పల్లినేని నివాసానికి చేరుకున్నారు. పల్లినేని సతీమణి మాజీ సర్పంచ్ మునిలక్ష్మితో పాటు కుమార్తెలను ఆయన పరామర్శించారు. ఆయన మరణం ప